నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: ఈఎస్‌ఐ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్ సీబీడీ ఏడీఈ చరణ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హుడా కాంప్లెక్స్, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని పేర్కొన్నారు.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో రూపాయల్లో..) టమాటా.11, నల్లవంకాయ18, పొడుగు వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 23, బజ్జీమిర్చి 18, క్యాప్సికమ్ 35, పచ్చకాకర 32, పందిరి బీర 35, క్యాబేజీ 8, క్యారెట్ 15, దొండ 28, గుండుబీన్స్ 40, గింజ చిక్కుడు 28, గోకరకాయ 35, కీర 18, దోసకాయ 23, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 30, ఆలుగడ్డ 21, చామగడ్డ 43, మొరంగడ్డ 23, కందగడ్డ 70, సొరకాయ 9, పొట్లకాయ15,అరటికాయ9,మునగకాయ 4–5, ముల్లంగి 4–5. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అడ్డగుట్ట: డివిజన్‌లోని మార్కండేయ సహిత శివ పంచాయతన దేవాలయ ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివునికి అభిషేకం, రుద్రహోమం చేశారు. ఆదివారం శివపార్వతుల కల్యాణంతో పాటు మధ్యాహ్నం అన్నదాన నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు ఉంటుందన్నారు. పద్మశాలి సంఘం నాయకులు పెండెం మనోహర్, బొమ్మ నరేందర్, సంతోష్, రామ్మూర్తి, రాములు, రామకృష్ణ, ప్రభాకర్, సత్యభూషణం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని మార్చాలి



బౌద్ధనగర్: పార్శిగుట్టలోని న్యూ అశోక్ నగర్ నగర్‌లో ఉన్న విద్యుత్ స్తంభం షాక్ కొడుతోందని స్థానికులు వాపోతున్నారు. 30 సంవత్సరాల క్రితం దీనిని ఏర్పాటు చేశారని, శిథిలావస్థకు చేరి ఒకవైపు వంగిపోయిందంటున్నారు. అప్పుడప్పుడు షాక్ కొడుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరగకముందే స్తంభాన్ని మార్చాలని కోరుతున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



రాంగోపాల్‌పేట్: ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మార్కెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన మేరకు.. సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ రోడ్ ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడివుందని స్థానికులు సమాచారం అందించారు. 108 సిబ్బంది పరిశీలించి అతను అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతుడికి సుమారు 45–50 ఏళ్ల వయసుంటుందని, నీలం రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అనారోగ్యంతో చనిపోయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

అడ్డగుట్ట: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వృద్ధురాలు శనివారం మృతి చెందింది. ఈ ఘటన తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన మేరకు..తుకారాంగేట్‌లోని సుభాష్ విగ్రహం వద్ద ఈ నెల 2న సుమారు 60 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వృద్ధురాలు అపస్మారకస్థితిలో పడి ఉంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న తుకారాంగేట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వృద్ధురాలు శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

అడ్డగుట్ట: కుటుంబ కలహాల కారణంగా ఓ మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ షాహీద్ పాషా తెలిపిన మేరకు.. కూకట్‌పల్లికి చెందిన హేమలత(36) ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తోంది. భార్యాభర్తల మధ్య జరిగిన గొడవల కారణంగా రెండు రోజుల క్రితం హేమలత నార్త్‌లాలాగూడలోని పుట్టింటికి వచ్చింది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో హేమలత తల్లి తన కంటి పరీక్ష కోసం ఈసీఐఎల్‌కు వెళ్లి తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు తిరిగొచ్చింది. ఇంటి లోపలి నుండి గడియ పెట్టి ఉండగా తలుపు తట్టినా తీయకపోవడంతో బద్దలుగొట్టి లోపలికి వెళ్లి చూడగా హేమలత సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి



సంత్ సేవాలాల్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



సంత్ శ్రీసేవాలా మహారాజ్ జయంతి వేడుకల్లో బీజేపీ నాయకులు

సనత్‌నగర్: బంజారాల ఆరాధ్య దైవం శ్రీసద్గురు సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనవారం ఘనంగా నిర్వహించారు. అమీర్‌పేట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సమీపంలో హేమంత్‌నాయక్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీశైలంగౌడ్, సోమ్లా సాయిరామ్, పవన్‌కుమార్, గౌలికర్ ప్రశాంత్, ప్రణీత్, నిరంజన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట: బంజారాజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేట డివిజన్‌లోని బాపూనగర్‌లో శనివారం నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన హాజరై సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సన్మార్గంలో నడిపించేందుకుసంత్ సేవాలాల్ కృషి చేశారని కృషిచేశారన్నారు. కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు హరిసింగ్ జాదవ్,బీఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి నామన సంతోష్ మణికుమార్ పాల్గొన్నారు.

రసూల్‌పురా: గిరిజనుల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ మహరాజ్ తన జీవితాన్ని అంకితం చేశారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. న్యూబోయిన్‌పల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల్లో శనివారం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింసను విడ నాడాలని, శాంతియుతంగా జీవించాలని సేవాలాల్ మహరాజ్ ప్రజలను కోరారన్నారు. ప్రతి ఒక్కరు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గిరిజన పాఠశాల విద్యార్థులతో కలసి శ్రీగణేష్ అత్యంత ఉత్సాహంతో నృత్యం చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి రమేష్ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సరస్వతి దేవాలయం ఎదుట నిర్వహించగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కమల్ సురేష్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ వైస్ ప్రిన్సిపల్ ప్రొ.మంగునాయక్, ప్రొ.లక్ష్మన్‌నాయక్, ప్రొ.బాలునాయక్, బీజేపీ నేత బుల్లెట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గిరిజన పాఠశాల విద్యార్థులతో కలసి నత్యం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



వేడుకల్లో పాల్గొన్న నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి

మధురానగర్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్ కాలనీ అభివృద్ధి కోసం ఎంపీ లాడ్స్ నిధులు కేటాయించాలని కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం కేంద్ర మంత్రి జీ.కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు రహదారులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రిని కోరారు. కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మచారి పాల్గొన్నారు.

మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్గించే బడ్జెట్

మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ్‌చందర్‌రావ

లాలాపేట: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చిందని మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ్‌చందర్‌రావు అన్నారు. శనివారం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో ప్రకాశం పంతులు అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో బడ్జెట్‌పై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ సి.కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు మాట్లాడుతూ.. బడ్జెట్ వికసిత్ భారత్‌ను ప్రతిబింబించేలా ఉందన్నారు. మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేలా రూ 12 లక్షల ఆదాయ వర్గాలకు ఇన్‌కం టాక్స్‌ను మినహాయింపు చేయడం ఎంతో గొప్ప ఉపశమనం అన్నారు. కార్యక్రమంలో ప్రకాశం అధ్యయన సంస్థ సెక్రటరీ టి. శ్రీరామ్, అసోసియేషన్ సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి’



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు సైదాఖాన్

సుందరయ్య విజ్ఞానకేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతుల ముస్లిం తెగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సైదాఖాన్ డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సైదాఖాన్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అత్యంత దుర్భర జీవితాన్ని ఈ వర్గాలు అనుభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రకాల రకాల వృత్తులను చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న వారికి రాష్ట్రంలో గుర్తింపు లేకుండా పోయిందన్నారు. ముఖ్యంగా వీరికి కులసర్టిఫికెట్లు కూడా లేవని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్, కోశాధికారి రసూల్, ఇమామ్, రషీద్, అలీ అబ్బాస్, కమల్, గౌస్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎన్‌ఆర్ లక్ష్మణ్ రావు

కాచిగూడ: దేవాలయాల భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కాచిగూడ లోని భజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోషామహల్ నియోజకవర్గంలోని దూతరీ ఘాట్ దేవాలయం (షాహినాథ్ గంజ్), మహాలక్ష్మీ టెంపుల్, మహాదేవ్ టెంపుల్ (ఫీల్‌ఖానా) ఒక్కో దేవాలయాలనికి సంబంధించిన భూములను కబ్జాదారులు అక్రమించి 1100 గజాల నుండి 2000 గజాలను అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును అడ్డుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ వీఎల్ రాజు, వడ్లమూరి కృష్ణస్వరూప్

కాచిగూడ: మార్చిలో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయడానికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వీఎల్ రాజు, గౌరవ అధ్యక్షుడు వడ్లమూరి క్రిష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. వర్గీకరణ బిల్లును అడ్డుకోకపోతే మాలజాతికి భవిష్యత్తు లేదని, బానిసత్వం తప్పదని వారు అన్నారు. శనివారం నారాయణగూడలోని మాల మహానాడు కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి జరుగుతున్న కుట్రలను మాల ప్రజా ప్రతినిధులు అడ్డుకోవాలన్నారు.

జాన్‌వెస్లీకి ఓయూ విద్యార్థి నేతల సత్కారం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థి నేతలతో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ముచ్చటించారు. శనివారం ఓయూ పరిశోధన విద్యార్థులు, విద్యార్థి నేతల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీలో తెలంగాణలో భవిష్యత్తు ప్రత్యామ్నాయ రాజకీయాలు అనే అంశం చర్చాకార్యక్రమం జరిగింది. నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. (15ఎస్‌ఈసీ104–160061) ఓయూ విద్యార్థి నేతలలో జాన్‌వెస్లీ

ఆటో డ్రైవర్ల నిరసన



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు

లాలాపేట: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఏఐటీయూసీ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జాల కృష్ణమూర్తి అన్నారు. శనివారం ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై ఈ నెల 24న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు హాజరైతున్నట్లు పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి

ముషీరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్రమోదీని బీసీ కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కించపర్చడాన్ని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని, దేశంలోని బీసీలందరినీ ఆయన కించపరిచారని విమర్శించారు. ప్రధాన మంత్రి కన్వర్టెడ్ బీసీ అని అనడం ఆయన అవగాహన రాహిత్యం అని ధ్వజమెత్తారు. బీసీ సమస్యలపై, రిజర్వేషన్లపై జరుగుతున్న ఉద్యమాలను పక్కదారి పట్టించడానికి రేవంత్‌రెడ్డి వేసిన ఎత్తుగడ అని పేర్కొన్నారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు వేముల రామకృష్ణ, గొరిగె మల్లేష్ యాదవ్, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్: అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. మేడ్చల్ రైల్వేస్టేషన్ 5వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు సదరు వ్యక్తి మృతి చెందినట్టు గుర్తించారు. మృతుడి గుర్తింపు కోసం పోలీసులకు ఆధారాలు లభించలేదు.

మౌలాలిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

◆ మౌలాలి రైల్వే యార్డు సమీపంలో మహిళ మృతదేహాన్ని పోలీసులు శనివారం గుర్తించారు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం... సుమారు 60 ఏళ్ల మహిళ మృతదేహం మౌలాలి యార్డు ప్రాంతంలో గుర్తించిన పోలీసులకు మృతురాలి వివరాలు లభించలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌ఈఎంపీఎస్ నాయకులు

అడ్డగుట్ట: రైల్వే ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఇండియన్ రైల్వే మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ అధ్యక్షుడు సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం లాలాగూడ రైల్వే క్యారేజ్ వర్క్‌షాప్ వద్దనున్న ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన పెన్షన్, యూనిఫైడ్ పెన్షన్‌లు ఉద్యోగుల పాలిట గుదిబండలా మారాయన్నారు. ఈ పెన్షన్ స్కీమ్‌ల ద్వారా లక్షలాది మంది రైల్వే కార్మికులు నష్టపోతారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించే వరకు దేశ వ్యాప్తంగా బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉద్యోగులను చైతన్య పరుస్తామన్నారు. ఐఆర్‌ఎంఓపీఎస్ ప్రధాన కార్యదర్శి అమిత్ మలంగి, సంతోష్ పాండే, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే చట్టపరమైన చర్యలు



అధికారులు,సిబ్బందితో సమావేశమైన జీఎం హరిశంకర్

అమీర్‌పేట: ఉద్యోగులు అవినీతికి పాల్పడితే విధుల నుండి తొలగించడమే క్రిమినల్ కేసులు పెడతామని జలమండలి డివిజన్–6 జనరల్ మేనేజర్ హరిశంకర్ హెచ్చరించారు. ఎస్‌ఆర్‌నగర్‌లో డివిజన్ పరిధిలోని డీజీఎంలు, సెక్షన్లలకు చెందిన మేనేజర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, లైన్‌మెన్స్, మీటర్ రీడింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా డివిజన్ పరిధిలోని అన్ని చోట్ల నీటి కనెక్షన్లకు సంబంధించిన కమర్షియల్ సర్వేను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంతో ఎవరైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎలాంటి అంతరాయం నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. నగరంలో చేపడుతున్న సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీలో భాగంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ మొదటి దశ విజయవంతమైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కోర్టుకు వెళితే తప్ప నిధులు విడుదల కావడం లేదు



కోర్టు తీర్పు గురించి వివరిస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ

రసూల్‌పురా: కంటోన్మెంట్‌కు బోర్డుకు రావాల్సిన నిధులు విడుదల విషయంలో హైకోర్టు మెట్లెక్కితే తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావడం లేదని బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ అన్నారు. మహేంద్రహిల్స్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. కోర్టు మెట్లెక్కితే తప్ప నిధులు రాని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టీపీటీ చార్జ్‌లపై కోర్టుకు వెళితే రూ.120 కోట్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌కు చెల్లించాలని కోర్టు తీర్పు వెలువరించిందన్నారు. ఆ నిధులతో అభివృద్ధి పనులను చేపడు తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధికి ఎంత నిధులు తీసుకవచ్చారని ఎంత అభివృద్ధి చేశారో చెప్పాలని సవాల్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజాయనంద్, టోపి శంకర్ పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో క్రీడలకు పెద్ద పీట

మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



బీఆర్‌ఎస్వీ కాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో క్రీడలకు పెద్ద పీట వేసినట్లు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ నెల 17 కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో జరుగుతున్న కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హాయంలో పట్టణాలతో పాటు గ్రామాల్లోను క్రీడా కారులను ప్రొత్సహిచేందుకు ప్రత్యేకంగా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్, ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ ఛైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేలెండర్‌ను ఆవిష్కరించారు.

మోదీని విమర్శించే.. నైతిక హక్కు సీఎంకు లేదు

బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి

కాచిగూడ: దేశ ప్రధాని నరేంద్రమోదీని విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. ప్రపంచలో భారత్‌కు మంచి గుర్తింపు తెస్తున్న ప్రధాని మోదీని కులం పేరుతో విమర్శించడం అనుచితమని ఆయన అన్నారు. శనివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ రెడ్డి ఈ విధమైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ కుల ప్రస్తావన ఎప్పుడూ తేలేదని, ఆయన కులం గురించి రేవంత్‌రెడ్డికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు.

క్రమశిక్షణ ఉంటే ఉన్నత శిఖరాలు సాధ్యం

సుందరయ్య విజ్ఞానకేంద్రం: క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని హోమియోపతి వైద్యులు డాక్టర్ శ్రీలత అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ.. ఉత్తమ వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. వ్యక్తి నిర్మాణ శీలంతోపాటు ఓపిక, పట్టుదల, ధైర్యం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలప్పబాడలో రోడ్డు మరమ్మతులు చేపట్టండి



కాచిగూడ: బాలప్పబాడలో గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రోడ్డుపై ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. శనివారం డివిజన్‌లోని లింగంపల్లి, కుర్మబస్తీ, బాలప్పబాడ తదితర ప్రాంతాలలో ఆమె పాదయాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు బల్వీర్, కృష్ణకుమార్, శీరసాగర్ పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న 8 మంది రిమాండ్

చిక్కడపల్లి: గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని సేవిస్తున్న 8 మంది యువకులను చిక్కడపల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరివద్దనుంచి 300 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్రవాహనాలు, 9 సెల్‌ఫోన్లు , రూ.12,270లను నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ తెలిపిన మేరకు.. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని బస్‌భవన్ ముందుగల రోడ్డులో పలువురు యువకులు గుంపులుగా చేరి గంజాయి బేరాలు చేస్తుండగా చిక్కడపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందం వారిని పట్టుకున్నారు. వీరిలో రిసాలకు చెందిన మహ్మద్‌సిద్ధిక్‌ఖాన్(23), రాంనగర్‌కు చెందిన మహ్మద్ సోహెబ్(25), బేగంపేటకు చెందిన పీక జతీన్(21), రిసాలగడలకు చెందిన మహ్మద్ నసీర్(20), మహ్మద్ సాహిఫ్(21), బేగంపేటకు చెందిన ఆర్య(19), మహ్మద్ ఫరీద్‌కాన్(20), తిరుమలగిరికి చెందిన శెగ్గరి విఘ్నేష్(26) నుంచి గంజాయిని, బైకులను, సెల్‌ఫోన్లను, నగదును స్వాధీనం చేసుకున్నారు.